ఆంధ్రప్రభ
Est 1938
www.prabhanews.com
Journalism first!

జేఎన్‌టీయూహెచ్‌లో స్పెషల్ డ్రైవ్

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 6 (ఆంధ్రప్రభ) : విద్యార్థులు కళలు, నైపుణ్యా
ప్రదర్శనపై దృష్టి సారించాలని జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డా.కె.వెంకటేశ్వరరా
సూచించగా, క్యాంపస్‌లో పారిశుద్ధ్యం, పరిపాలనా సామర్థ్యాన్ని పెంచేందుక
అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని వీసీ డా.టి.కిషన్‌కుమార్‌రె
ఆదేశించారు. జేఎన్‌టీయూహెచ్ ప్రధాన క్యాంపస్‌తో పాటు కాన్స్టిట్యూయెం
కళాశాల్లో పది రోజుల పాటు సాగే ప్రత్యేక డ్రైవ్‌ను శుక్రవారం వీసీ, రిజిస్ట్రా
లాంఛనంగా ప్రారంభించారు. శనివారం జేఎన్ ఆడిటోరియంలో తెలంగాణ పోలీ
మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో జరిగే స్టాండ్ విత్ హర్ కార్యక్రమాని
ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

07/03/2026 | Hyderabad | Page : 14
Source : https://epaper.prabhanews.com

జేఎన్‌టీయూలో సాంకేతిక పండుగ ప్రారంభం

ఎగ్జిబిట్లను తిలకిస్తున్న విద్యార్థులు

రామగిరి, మార్చి 6 : స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో అవిష్కృత్-2026 సాంకేతిక పండుగ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ బీ విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సాంకేతిక పండుగను ప్రారంభించారు. కళాశాలలోని ఆరు బ్రాంచ్‌ల విద్యార్థులు క్యాంపస్‌ను అందంగా ముస్తాబు చేశారు. టెక్నికల్ ఈవెంట్స్‌తో పాటు నాన్ టెక్నికల్ కార్యక్రమాలను కూడా విద్యార్థులు నిర్వహించారు. అలాగే ఆయా బ్రాంచ్‌లకు చెందిన పరికరాలను కూడా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. సింగరేణి సంస్థ మైన్స్ రెస్క్యూస్టేషన్ సిబ్బంది తమ పరికరాలతో హాజరై మినీరియా కార్యక్రమంలో విద్యార్థులకు వివరించారు. కమాన్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు కూడా సందర్శించి ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ప్రిన్స్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్, మెకానికల్ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి, పరిపాలనాధికారి సుమన్, అన్ని బ్రాంచ్‌ల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ

అట్టహాసంగా సాంకేతిక పండుగ

మనతెలంగాణ/రామగిరి : మంథని కిన్నెరసాని ఇంజనీరింగ్ కళాశాలలో అవిష్కృత్ 2026 పేరిట 6వ సారి అట్టహాసంగా ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ బీ విష్ణువర్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొని రెండు రోజుల పాటు జరిగే టెక్ ఫెస్ట్‌ను ప్రారంభించారు. టెక్ ఫెస్ట్ సందర్భంగా కళాశాలను అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులు అందంగా ముస్తాబు చేశారు. టెక్నికల్ ఈవెంట్స్‌తో పాటు నాన్ టెక్నికల్ కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించారు. రెండు రోజుల పాటు కళాశాల ప్రాంగణం విద్యార్థుల కోలాహలం, కేరింతలతో టెక్ ఫెస్ట్ జరుగుతుంది. టెక్నికల్ ఈవెంట్స్‌లో విద్యార్థులు మూడో ఆప్షనుగుణంగా తమను తాము చేశారు. అలాగే ఆయా బ్రాంచ్‌లకు సంబంధించిన పరికరాలను సైతం ప్రదర్శనలో ఉంచారు. సింగరేణి సంస్థకు చెందిన మైన్స్ రెస్క్యూస్టేషన్ సిబ్బంది తమ పరికరాలతో హాజరై మినీరియాలో విద్యార్థులకు వివరించారు. కమాన్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు టెక్నికల్ ఫెస్ట్‌ను తిలకించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం ఉదయ్‌కుమార్, మెకానికల్ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, పరిపాలనాధికారి సుమన్, అన్ని బ్రాంచ్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

Sat, 07 March 2026
https://epaper.manatelangana.news/c/793137

మహిళల భద్రత కోసం 'స్టాండ్ విత్ హర్-మెన్ స్టాండింగ్ ఫర్ ఉమెన్'

నేడు జేఎన్‌టీయూ ఆడిటోరియంలో ప్రారంభించనున్న సీఎం రేవంత్

సాక్షి, హైదరాబాద్: మహిళలపై హింసను అరికట్టడంలో పురుషులు కూడా భాగస్వాములు కావాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం 'స్టాండ్ విత్ హర్-మెన్ స్టాండింగ్ ఫర్ ఉమెన్'కార్యక్రమాన్ని చేపట్టనుంది. నేడు ఉదయం 11 గంటలకు కేపీహెచ్‌బీలోని జేఎన్‌టీయూ ఆడిటోరియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు డీజీపీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

వసుమతికి నారికీర్తి అవార్డు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఫారెన్ రిలేషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ దేవర వసుమతి నారికీర్తి అవార్డు అందుకున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విశ్వ సాహితి కళా వేదిక వారు విద్యా రంగంలో ఆమె అందిస్తున్న సేవలకు గుర్తింపుగా గురువారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో జ్ఞాపికను అందించి శాలువాతో సత్కరించారు.

ఘనంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ప్రారంభం

జేఎన్‌టీయూలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ టీకేకే రెడ్డి. చిత్రంలో రిజిస్ట్రార్ కేవీఎల్

కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో శుక్రవారం ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం ప్రారంభమైంది. కార్యాలయాలు, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి. కూకట్‌పల్లి జోన్, మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్ల కార్యాలయాల్లో పరిసరాలను సిబ్బంది శుభ్రం చేశారు. జేఎన్‌టీయూలో వీసీకుమార ప్రజాపాలన కార్యక్రమాలను వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తరగతి గదులు, పరిసరాలు, మైదానం తదితరాలను విద్యార్థులతో కలిసి అధ్యాపకులు శుభ్రం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ వాలంటీర్లు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పదిరోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.రందన తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పద్మ, డాక్టర్ లక్ష్మయ్య, ఉదయ్‌కుమార్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

విద్యార్థులు తయారు చేసిన జేఎన్‌టీయూ కళాశాల నమూనాను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ విష్ణువర్ధన్

జేఎన్‌టీయూలో ఆవిష్కృత-2026 ప్రారంభం

కమాన్‌పూర్(పెంబటిరిజాలనీ), న్యూస్‌టుడే: రామగిరి మండలం పన్నూరులోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఆవిష్కృత్-2026 సాంకేతిక పండగ శుక్రవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ ప్రారంభించారు. టెక్నికల్, నాన్ టెక్నికల్ ఈవెంట్లను విద్యార్థులు నిర్వహించారు. టెక్నికల్ ఈవెంట్స్‌లో విద్యార్థులు నూతన ఆవిష్కరణలను తయారు చేశారు. అలాగే ఆయా బ్రాంచ్‌లకు సంబంధించిన పరికరాలను సైతం ప్రదర్శనలో ఉంచారు. సింగరేణి సంస్థకు చెందిన మైన్స్, రెస్క్యూ స్టేషన్ సిబ్బంది తమ పరికరాలతో వచ్చి విద్యార్థులకు వివరించారు. కమాన్‌పూర్ జడ్పీ పాఠశాల విద్యార్థులు ఉన్నత పాఠశాల విద్యార్థులు సాంకేతిక పండగను వీక్షించారు. కళాశాల ఆవరణలోని క్రీడా మైదానంలో సాయంత్రం విద్యార్థులు చేసిన ఫ్యాషన్ నృత్యాలు ఆకట్టుకొన్నాయి. వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్, మెకానికల్ ప్రొఫెసర్ శ్రీధర్‌రెడ్డి, పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 07/03/2026 EditionName : TELANGANA(PEDDAPALLE) PageNo : 02

పరిపాలన సామర్థ్యంపై జేఎన్‌టీయూహెచ్‌లో ప్రత్యేక డ్రైవ్

నేడు కూకట్‌పల్లి రాక..

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ డైరెక్టర్ వసుమతికి పురస్కారం

పురస్కారం అందుకుంటున్న వసుమతి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 6: జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ డీయూఆర్‌ఎఫ్ డైరెక్టర్ దేవర వసుమతికి నారికీర్తి పురస్కారం లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు నారికీర్తి అవార్డులతో సన్మానించారు. దీనిలో భాగంగా విశ్వసాహిత్ కళావేదికపై తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్మన్ చేతుల మీదుగా విద్యా, సామాజిక సేవారంగంలో విశిష్టమైన సేవలందించిన వసుమతిని నారికీర్తి అవార్డుతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం వర్సిటీలో వసుమతికి వర్సిటీలోని ప్రొఫెసర్స్, విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులు కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

సాక్షి

అట్టహాసంగా ఆవిష్కృత్ సాంకేతిక పండుగ

ప్రదర్శనలు పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

రామగిరి(మంథని): మంథని జేఎన్‌టీయూలో శుక్రవారం ఆవిష్కృత్ -2026 సాంకేతిక పండుగ అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండు రోజులపాటు జరిగే టెక్ ఫెస్ట్ ప్రారంభించారు. ఆరుబ్రాంచ్‌ల విద్యార్థులు కాలేజీని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. టెక్నికల్ ఈవెంట్స్‌తో పాటు నాన్ టెక్నికల్ ఈవెంట్స్‌ను నిర్వహించారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు తయారు చేసి ప్రదర్శనలో పెట్టారు. సింగరేణి మైన్స్ రెస్క్యూ స్టేషన్ సిబ్బంది తమ పరికరాల గురించి వివరించారు. కమాన్‌పూర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు టెక్నికల్ ఫెస్ట్ తిలకించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, మెకానికల్ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

07/03/2026 | Peddapalli District | Page : 2
Source : https://epaper.sakshi.com/

జేఎన్‌టీయూహెచ్ డైరెక్టర్ ప్రొ.డి. వసుమతికి నారీ కీర్తి పురస్కారం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు "నారి కీర్తి" అవార్డులను విశ్వసాహితీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్మన్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం చేశారు. విద్యారంగం, సామాజిక సేవలో ఎనలేని కృషి చేసినందుకు విశ్వ సాహితీ కళ వేదిక వారు నారి కీర్తి అవార్డు జేఎన్‌టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ డీయూఎఫ్‌ఆర్ డైరెక్టర్, కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ దేవర వసుమతికి రవీంద్ర భారతిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో అవార్డ్ ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న ప్రో.వసుమతికి ప్రొఫెసర్స్, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పలువురు అభినందనలు తెలిపారు.